GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 02-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

# శుభా పరిణామం




- మా చిన్నప్పుడు బడిలో కులాల గురించి తెలియదు...
- రాబోయే రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి
- నల్లగొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన
- భవిష్యత్తులో నైపుణ్యంతో కూడిన విద్య అందుబాటులోకి
- గత ప్రభుత్వం విద్య, వైద్యాన్ని గాలికి వదిలేసింది
- విద్య, వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



చౌటుప్పల్,మార్చి 01, క్రైమ్ మిర్రర్

మునుగోడు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూలు రావడం శుభ పరిణామమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడులోని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, టీజీఈడబ్ల్యు ఐడిసి ఎండి గణపతి రెడ్డి లతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమిపూజ చేసారు.అనంతరం అందరితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు.

రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తుందన్నారు. తమ చిన్నప్పుడు చదువుకునేటప్పుడు బడిలో కులాల ప్రస్తావన తెలియదని,అన్ని కులాల వాళ్ళం ఒకే బడీలో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా చదువుకునే వాళ్ళమని గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో కులాలకు అతీతంగా అందరూ కలిసి చదువుకోవచ్చునన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు ప్రత్యేక తెలిపారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల

మిగతా 2లో

# విజయవంతంగా ముగిసిన మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఫైనల్ రేసులు

- బీవీఆర్ఐటీ వేదికగా జాతీయ స్థాయి బగ్గీల పోటీలు
- ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ సి.ఎస్. మహేందర్
- పచ్చ జెండా ఊపి ఫైనల్ రేసుల ప్రారంభం
- దక్షిణ భారతదేశంలో వరుసగా మూడో ఏడాది బాజా పోటీలు
- శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ
- దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల నుంచి పాల్గొన్న విద్యార్థులు
- మొత్తం 51 బగ్గీలు ఫైనల్‌కు 32 అర్హత
- విజేతలకు నగదు బహుమతుల ప్రదానం
- శ్రీ విష్ణు ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్‌కు ప్రత్యేక అవార్డులు
- డాక్టర్ ముత్తు లాగుకు ద్రోణాచార్య అవార్డు

6లో




# చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి...
- స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి....
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేడబోయిన మమత

7లో



# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం శుభ పరిణామం



రూపాయల వ్యయంతో, 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శు పరిణామమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఈ పాఠశాలలో అన్ని కులాల వారు, అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసిందన్నారు. గత ప్రభుత్వం కొందరికి బర్లిచ్చారు, కొందరికి గొర్లిచ్చారు, కొందరికి చేప పిల్లలు ఇచ్చారు కానీ నాణ్యమైన విద్యను మాత్రం అందించలేదన్నారు.

**విద్య,వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు.**

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీయని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోందని తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిందని,అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 76, 35,115 మంది విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారు. ప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారని గుర్తు చేశారు. విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయిందని కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలన్నారు. బడ్జెట్లో 10 నుండి 15% బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుందన్నారు. బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9,700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారన్నారు. మునుగోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు ఎంతైనా తీసుకురావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచామని గుర్తు చేశారు. విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉందన్నారు. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదన్నారు. నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగానే మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు ముందడుగు పడ్డదని సంతోషం వ్యక్తం చేశారు.నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని,నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లా అని తెలిపారు.

**విద్య,వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి :ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. విద్యా వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శుభాభినందనలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి తనవంతు ప్రయత్నం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయన్నారు. విద్య, వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నదని, నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం శు భ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు,వార్డు మెంబర్లు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**కోదాడ మార్చి 01 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: సివి రామన్ పరిశోధన ఫలితాన్ని పురస్కరించుకొని నేషనల్ సైన్స్ డే గా శనివారం గణేష్ నగర్ లోని శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా టీఎన్జీవో ప్రెసిడెంట్ భూపాల్ రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేందర్, ఈజీఎమ్ మురళీకృష్ణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన జ్ఞానాన్ని సంపాదించుకుంటూ ఆ జ్ఞానంతో అభివృద్ధి చెందుతూ మంచి విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థులు సివి రామన్,అబ్దుల్ కలాం లాంటి మేధావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. నేడు ప్రపంచంలో మొత్తం సైన్స్ మీదనే ఆధారపడి నడుస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ దండా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వీరారెడ్డి, గోపాలకృష్ణ, ప్రవీణ్, డీన్ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబంధువు గా బడుగు బలహీన వర్గాలకు అండగా మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** పీడిత ప్రజల నాయకులు, పేదల పక్షపాతి స్వర్గీయ క్రీ. శే. పల్లా జాన్ రాములు గారి కుమారుడు ప్రముఖ సమాజ సేవకులు యువ నాయకులు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరానికి భారీ స్పందన తో విజయవంతమైంది ఖమ్మం నగరంలో నీ మిషన్ హాస్పిటల్ ప్రాంగణం లో నిర్వహించబడిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరము మరియు రక్తదాన శిబిరం భారీగా విజయవంతమైంది. ఈ శిబిరానికి సుమారు 1000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద మధ్య తరగతి ప్రజలు పాల్గొని నిపుణులైన డాక్టర్ల తో వైద్యం చేయించుకున్నారు. వీరికి ఉచితంగా కంటికి సంబంధించిన మందులు మరియు కళ్ళజోళ్ళు పల్లా కిరణ్ ఉచితంగా అందజేశారు.పల్లా కిరణ్ పిలుపుతో పెద్దఎత్తున దాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం లో దాతలు ఇచ్చిన రక్త యూనిట్స్ సేకరించి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పల్లా కిరణ్ గవర్నమెంట్ హాస్పిటల్ కి అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి వాసన్ ఐ కేర్ నుంచి నిపుణులైన వైద్యులు సిబ్బంది వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం నీరు నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు మహిళలకు అనాథ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

# భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఏలా స్వాధీనం చేసుకుంటుంది

- భూధాన భూములలోనే
- పేదలకు పక్కా ఇళ్ళు కట్టించాలి
- పేదల ఇళ్ల కూల్చివేత కి ముగ్గురు మంత్రులే బాధ్యత వహించాలి
- పేదలకు న్యాయం చేయకపోతే ...
- సిపిఎం ఆందోళనలు ఉధృతం
- పోతినేని సుదర్శన్ రావు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




వెలుగుమట్ల భూధాన భూముల విషయంలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్ల కూల్చివేత కి జిల్లా కి చెందిన ముగ్గురు మంత్రులే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడుతూ మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని విమర్శించారు. భూధాన భూములు విలువైనవని పేర్కొనడం సరైనది కాదని అన్నారు. భూధాన భూములు దానం చేసిన వారు పేదల కోసమే దానం ఇచ్చారని గుర్తు చేశారు. 1965, భూదాన యజ్ఞ బోర్డు చట్టం కూడా ఈ భూములు పేదలకే ఇవ్వాలని చెపుతున్నదని ఆయన అన్నారు. అవి విలువ ఎక్కువున్నా, తక్కువున్నా పేదలకే చెందుతాయని ఆయన తెలిపారు. చట్టాన్ని పక్కన పెట్టి "విలువైన భూములు" అనే పేరుతో పేదలను అక్కడి నుంచి వెళ్లగొట్టడం చట్ట ఉల్లంఘనతో సమానమని స్పష్టం చేశారు. 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న భూముల్లో పేదలకు అక్కడికక్కడే పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూధాన భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలను చీలదీసి, బెదిరించి నష్టం కలిగించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారికి షెల్టర్ గా ప్రస్తుతం కేటాయించిన అంబేద్కర్ భవన్, టిటిడిని భవనాలకు వాడుకొనే నీళ్ళు కూడా బంద్ చేశారు. అక్కడ వృద్ధులు, చంటి పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు నరకం అనుభవిస్తున్నారని అన్నారు. గుట్టలలో ఇళ్లు వేసుకుని నివసిస్తున్న వారు అంతా పేదలేనని, వారికి న్యాయం చేయాలని కోరారు. వారిని స్వంత గ్రామాలకు పంపాలని మండల రెవిన్యూ అధికారులతో వత్తిడి చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పునరావాస కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ విషయంపై నైతిక బాధ్యత వహించాలని అన్నారు. భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఎలా స్వాధీనం చేసుకుంటుందని ప్రశ్నించారు. 147, 148, 149 సర్వే నెంబర్ల లోని ఈ భూధాన భూముల్లో ఈ పేదలకు నాటి చైర్మన్ రాజేందర్ రెడ్డి స్వయంగా పట్టాలు ఇచ్చారని చెప్పారని గుర్తుచేశారు. ఇళ్లు నిర్మించి ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, బండి రమేష్, భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్ పదవ తరగతి 1994 మిత్ర బృందం ఆధ్వర్యంలో శంకర్పల్లి చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ కు సన్మానం




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్పల్లి మున్సిపల్ లో ఆదివారం నాడు దోస్త్ మేరా దోస్త్ 1994 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి మనలో ఒక్కొక్కరు ఒక రంగంలో తమ తమ స్థాయిలో గుర్తింపు చెందిన వారికి సన్మానం చేయడం జరిగింది 1994 బ్యాచ్ లో మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా సాతప్రవీణ్ కుమార్ చైర్మన్ బాధ్యతలు చేపట్టినందుకు సన్మానం చేయడం ఎంతో ఆనందంగా భావించడం జరిగింది మరియు అదే ఎన్నికల్లో 1 వాడులో కౌన్సిల్గా ఎర్రోళ్ల ఆనంద్ గెలుపొంది నందుకు సన్మానం చేయడం జరిగింది మరియు చందిప్ప గ్రామంలో ఉప సర్పంచ్ గా గెల్పొందిన నర్సింలు మరియు సింగపురం గ్రామానికి చెందిన పోలీస్ డ్యూటీ చేసి ఖైదీలను ప్రాణాలకు తెగించి పట్టుకున్నందుకు అతనికి సన్మానం చేయడం జరిగింది. అలాగే సంతోష్ కుమార్ కూడా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మిరియాల రామకృష్ణ బుల్కాపురం మహేందర్ రెడ్డి రాజు పంతులు అంజిరెడ్డి మంగల్ లక్ష్మణ్ తోట సంతోష్ సతీష్ కుమార్ రాజేశ్వర్గౌడ్ రాజు నాయక్నర్సింలు వెంకటేశ్వరరావు రాజశేఖర్ కృష్ణ యాదవ్ శ్రీరామ్ రెడ్డి ప్రభాకర్దోస్త్ మేర దోస్త్ బ్యాచ్ 1994 సభ్యులందరూ పాల్గొని వారి అభిప్రాయాలు తెలపడం జరిగింది

# పెంచిన ఇంటి పన్నుల తగ్గింపుకై ఆస్తి పన్ను పరిష్కార మేళలో వినతి పత్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఆస్తి పన్ను పరిష్కార మేళ లో ఫెడరేషన్ ఆఫ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అధికారులు మార్చి నెలలో ప్రతి ఆదివారం ఆస్తి పన్ను పరిష్కారమేలా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బడంగ్పేట్ 16, సర్కిల్ లోని మీర్పేట్, ప్రశాంతి హిల్స్, జిల్లెల్ల గూడా, డివిజన్లకు సంబంధించి భారీగా పెంచిన ఇంటి పన్ను తగ్గింపునకై, జిహెచ్ఎంసి లో కొనసాగుతున్న వార్షిక అద్దె ఆధారిత విధానంలో ఉండే విధంగా టాక్సును రూపొందించాలంటూ బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయంలో ఇంచార్జ్ సౌమిక్ కి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహ్మ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, శాంతమూర్తి, ట్రెజరర్ నాగేశ్వరరావు, జాయింట్ ట్రెజరర్ ప్రేమ్ చంద్రరెడ్డి, సభ్యులు హైందవి రెడ్డి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.






# కల్వకుర్తిలో యూరియా కోసం రైతుల ధర్నా

- యాప్ లో బుకింగ్ తో ఇబ్బందులు అవుతున్నాయని ఆవేదన

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు.. యాప్ లో బుకింగ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సకాలంలో యూరియా దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంటకాలం దాటిపోతోందని..యూరియా అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. యాప్ లో ఆన్ లైన్ లో కాకుండా పాత పద్ధతిలోనే అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. సుమారు గంటకు పైగా రైతులు రోడ్డుపై కూర్చోవడంతో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. సిఐ నాగార్జున అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి ధర్నా విరమింపజేశారు.

# భర్తతో గొడవపడి పోలోజు రజిత అనే వివాహిత తన ఇద్దరు కూతుర్లతో అదృశ్యం

- భర్త పోలోజు రవీంద్ర చారి ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసిన హయత్ నగర్ పోలీసులు







**ఎల్బీనగర్ మార్చ్ 1,( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మునగనూరు ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పోలోజు రవీంద్ర చారి కార్పెంటర్గా పనిచేస్తున్నాడు. ఫిబ్రవరి 28 రోజున రవీంద్ర చారి భార్య పోలోజు రజిత, భర్తతో గొడవపడి తన ఇద్దరు పిల్లలు సాత్విక, రిత్విక లను తీసుకొని రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్ళింది. నేటి వరకు తిరిగి రాకపోవడంతో రజిత భర్త రవీంద్ర చారి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము అని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్....

**కొండాపూర్ క్రైమ్ మిర్రర్ :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో జరిగిన పెరుక రమేష్ పటేల్ గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. మరియు మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు నూతన గృహ ప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.





## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేత

**5వేల రూపాయలు అందించిన మాజీ సర్పంచు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన నిమ్మనగోటి అచ్చమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్,వార్డు సభ్యులు వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ ,కొంపెల్లి స్వప్న నాగరాజు, కోర్కొప్పుల మహేష్ ,తుమ్మలగూడెం యాదయ్య,బిఆర్ఎస్ జెనరల్ సెక్రటరీ గడ్డం అశోక్ ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోతె యాదిరెడ్డి, ఉప్పల మత్స్యగిరి, నిమ్మనగోటి గణేష్ ,మోతె నందా రెడ్డి ,ఏట ప్రభాకర్ రెడ్డి, నార్కట్పల్లి మత్స్యగిరి, మోతె లక్ష్మణ్ రెడ్డి, జిట్ట నాగరాజు, సిపిఎం నాయకులు భాషబోయిన రాములు,బండ బీరయ్య ,బిజెపి నాయకులు సుధాగాని శ్రీహరి గౌడ్,నిమ్మల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ పవన్ కుటుంబాన్ని పరామర్శించిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**ఎల్బీనగర్ మార్చ్ 1, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ తల్లి నాయకోటి సులోచన గత నెల 4 న మరణించిన సంగతి తెలిసినదే,

నేడు త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లూ ఇంద్రసేన రెడ్డి కొత్తపేట డివిజన్‌లోని మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ నివాసానికి విచ్చేసి వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, నవజీవన్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం, కొత్తపేట డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆత్మకూరు(ఎం)వాట్సాప్ గ్రూప్ ఆర్థిక సహకారం

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం అనారోగ్యంతో బాధపడుతూ లోడి సంతోష మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులకు"మన ఆత్మకూరు(ఎం)వాట్సాప్ గ్రూప్ సభ్యుల"సహకారంతో సేకరించిన 35,700 రూ.ల నగదు ఆర్థిక సహకారాన్ని యాస గోవర్ధన్ రెడ్డి, తొండల అనిల్ కుమార్ లు మృతురాలు లోడి సంతోష తల్లి గ్రామం రెడ్ల రేపాకలో అందచేయడం జరిగింది.సహాయం చేసిన సహృదయులకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.సహకారం అందించిన సహృదయులు:(1)తౌర్ర విష్ణు గారు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు 1000,(2)మేకల వెంకట్ రెడ్డి 1000,(3)యాస గోవర్ధన్ రెడ్డి (గోపి)500,(4) ఎలగందుల మహేష్ పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు 500,(5)పానుగంటి బాలగంగాధర్ పంతులు శివాలయం పూజారి 500,(6) మేడే రాజశేఖర్ చైర్మన్ ఆర్ ఎస్ విజ్ఞాన్ అకాడమీ విద్యా సంస్థలు, హైదరాబాద్ 1000,(7)కొంగరి పుష్పలత పరుశరాం 1వ వార్డు మెంబర్ 500,(8)ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్ పైళ్ల దామోదర్ రెడ్డి 500,(9)రాజపేట ప్రవీన్ 1000,(10)ఇందిరమ్మ కమిటీ మెంబర్ రంగ స్వప్న స్వామి గౌడ్ 500,(11) దేవాలయ కమిటీ డైరెక్టర్ దిగోజు శ్రీనివాస్ చారి 500,(12)ఆత్మకూరు(ఎం)పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మురారిశెట్టి మల్లేశం గుప్తా 1000,(13)రాగటి పాండు తండ్రి కీ.శే. రాములు హైదరాబాద్ 500,(14)సోమేశ్వర జువెల్లర్స్ నంగునూరి రమేష్ 500,(15) ఎండి అహ్మద్ సర్వేయర్ గ్లోబల్ ఇన్ఫ్రా డెవలపర్స్ 500,(16) రంగ చంద్రశేఖర్ ప్రగతి కిరాణం జనరల్ స్టోర్ 500,(17)ఆదిశేషు జ్యూస్ పాయింట్ 200,(18) తౌర్ర ఉప్పలయ్య హిందీ టీచర్ 500,(19)కదిరే శివ తండ్రి చంద్రయ్య 500,(20)మల్లం వెంకటేష్ 500,(21)పారుపల్లి నరేష్ తండ్రి బాలకృష్ణ థైరో కేర్ 500,(22)డాక్టర్ యలగందుల నరహరి వంశీ మెడికల్ ఏజెన్సీ (లోడి గోవర్ధన్ కి ప్రత్యక్షంగా అందచేత)2000,(23)యాస ప్రవీణ్ రెడ్డి పోలీస్ తండ్రి మధుసూధన్ రెడ్డి 1000,(24) దాచ రమేష్ గుప్తా కళ్యాణి కిరాణం&జనరల్ స్టోర్ సింగారం 300,(25)రంగ సంధ్యారాని శ్రీనివాస్11 వ వార్డు మెంబర్ 500,(26)పుట్ట శ్రీనివాస్ తండ్రి కీ.శే. పుట్ట విశ్వనాథం 1000,(27)కందారపు శ్రీశైలం మల్లన్న కురుమ మాతృసేవా సంస్థ 500,(28)రాయిపల్లి ఉపసర్పంచ్ పంజాల రామకృష్ణ గౌడ్ (శివసాయి ట్రేడర్స్)500,(29)హెచ్ఎంటివీ రిపోర్టర్ రమేష్ మోత్కూరు 500,(30)మల్ల క్రాంతి తండ్రి నర్సయ్య 500,(31)ఆలేటి నర్సింహా 500 (32)బండ రమేష్ తండ్రి నర్సయ్య 500,(33)గందే సత్యనారాయణ శ్రీ సాయిగణేష్ మెగా షోరూం 1000,(34) కమిటికారి వంశీ తండ్రి వెంకటేష్ 500,(35)12 వ వార్డు మెంబర్ కూరెళ్ల అనిల్ 500,(36)చిన్నం చిత్తరంజన్ టీచర్ 500,(37)గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పంజాల నర్సయ్య(విశ్రాంత ఉపాధ్యాయులు) 500,(38) మేడే బాలనర్సయ్య తహశీల్దార్ కార్యాలయం సబార్డినేట్ 500(39) పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ 500,(40)8వ వార్డు మెంబర్ ఎలగందుల సైదులు 500,(41)మాధ శ్రీహరి తండ్రి ముత్తయ్య కామునిగూడెం 500,(42)కొండా భార్గవి తండ్రి కీ.శే. ఆనంద్ 500,(43)గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్ 500,(44) రాచమల్ల క్రిష్ణ 300,(45)పాశం జలంధర్ రెడ్డి 500,(46)కోరే అయ్యాళం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు 500,(47)మన్నెం కిషన్ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి ,500(48)పంజాల శ్యామ్ తండ్రి వెంకటయ్య 500,(49)చెరుకు వెంకటేశ్వర్లు తండ్రి రాములు 500,(50)దడిపల్లి వెంకన్న టీచర్ 500,(51)నరాల మహేందర్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి 500,(52)పైళ్ల పద్మా రెడ్డి సంతోషిమాత హోటల్ 500,(53)కందడి వెంకట్ రెడ్డి బోర్ వెల్స్ 500,(54)చెరుకు వెంకటేశ్వర్లు(చెరుకు శ్రీను అన్న) 300,(55)7వ వార్డు సభ్యులు బూడిద శేఖర్ 500,(56)మజ్జిగ బాలరాజు టీచర్ 500,(57)9 వ వార్డు మెంబర్ తవిటి శైలజ రాజు 500,(58)ఎన్ డిసిసిబి ఆత్మకూరు(ఎం)బ్రాంచ్ మేనేజర్ ఎన్ స్నేహలత 500,(59) మురారిశెట్టి సంపత్ తండ్రి శ్రీశైలం గుప్తా 1000,(60)తిరునగరి యాదగిరి స్వామి(ఎల్ఐసీ)500,(61)లోడి శ్రీశైలం కామునిగూడెం 300,(62)జక్క కొండల్ రెడ్డి తండ్రి శివా రెడ్డి 500,(63)కుర్రేంల ప్రసాద్ 300,(64)యాస శేఖర్ రెడ్డి 500,(65)మొల్గూరి సత్యనారాయణ 500,(66) శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్ 500, మొత్తం రూ.లు=35,700/-మృతురాలి బంధువులకు అందచేసినారు.



# చర్చలంటూనే నమ్మకద్రోహంతో ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండించండి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 01:** ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ దాడులను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.ఆదివారం నాడు ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండిస్తూ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరులో నల్లజండాలతో నిరసన తెలుపుతూ అమెరికా,ఇజ్రాయిల్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,ఒక ప్రక్క చర్చలంటూనే నమ్మక ద్రోహానికి పాల్పడుతూ ఇరాన్, మధ్యప్రాచ్యంలో అగ్నిగుండంగా మార్చుతూ ప్రజలపై,స్కూల్ పిల్లలను టార్గెట్ చేస్తూ హంతక దాడులకు పాల్పడటం అమానవీయ చర్య అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికే మూడో ప్రపంచ దేశాల అంతర్గత విషయాలలో జోక్యం చేసుకుంటూ ప్రపంచ దేశాల ప్రజలకు తీరని అన్యాయానికి పాల్పడుతుందని,వెనుజూవెలలో ఆ దేశాధ్యక్షున్ని,అతని భార్యను కిడ్నాఫ్ చేయడం, పాలస్తీనాపై ఇజ్రాయిల్ ద్వారా ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తూ ప్రజలను ఊచకోతకోస్తూ రక్తం మరిగిన పులిలా గాండ్రించడంను ప్రపంచ దేశాలు, ప్రజలు తీవ్ర ప్రమాదంగా చూడాలని,అమెరికా సామ్రాజ్యవాదం ఆయా దేశాలపై సాగిస్తున్న హంతక దాడులకు వ్యతిరేకంగా పోరాడిలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ ఓ డబ్ల్యూ జిల్లా అద్యక్షులు ఆర్.సీత, మందనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ,పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, మాలోత్ మోతీలాల్,తమ్మడి మాధవి,గడ్డం పద్మ,ఇక్కిరి మాధవి,కొమ్మిడి లత, తమ్మడి రమేష్, కుర్రి మార్కండేయ,గడ్డం సత్తి,తదితరులు పాల్గొన్నారు.



# మొగుదాల స్వామి గౌడ్ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**చౌటుప్పల్,మార్చి 01, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ తండ్రి, చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మామ మొగుదాల స్వామి గౌడ్ దశదినకర్మ వలిగొండ రోడ్లోని ఎస్ ఏం రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించగా ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని మొగుదాల స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. వారితోపాటు కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు,బంధువులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాడ్గుల మండలం అభివృద్ధి పరుగులు ఎమ్మెల్యే కసిరెడ్డి కి నాయకుల కృతజ్ఞతలు..

- కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితీ అభినందన్ రెడ్డి. .

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) :** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుండగా, మాడ్గుల మండలం అభివృద్ధి పరుగులు తీస్తోందని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో కోనాపూర్ గేట్ నుండి మాడ్గుల వరకు డబుల్ లైన్ బీటీ రోడ్డు నిర్మాణం ప్రారంభమవడం మండల ప్రజలకు ఊరటనిచ్చిందన్నారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితీ అభినందన్ రెడ్డి మాట్లాడుతూ, మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మాడ్గుల మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రజలు కలిసి ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.



# ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమర వీరులకు ఘన నివాళులు

- ఎస్సీ వర్గీకరణ అమలు ప్రాణ త్యాగాధనులైన మాదిగ అమర వీరులు మరియు ఎమ్మార్పీఎస్ మిలిటెంట్ ఉద్యమకారుల పోరాటాల ఫలితమే
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 01:** రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవనంపై దాడి చేసిన ఘటనలో ప్రమాదావశత్తు 90% కాలి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర మాదిగ,దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ, మరియు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జీలో గాయపడి మృతి చెందిన భారతి మాదిగల చిత్రపటాలకు పూలమాలవేసి ఆదివారం రోజు తేదీ:01/03/2026 న ఆలేరు నియోజకవర్గ కేంద్రం మరియు మండల కేంద్రంలో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ముఖ్య అతితిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు కాలి తీవ్ర గాయాలతో మర్చి 1వ తేదీన మరణించడం జరిగిందని తెలిపారు మరియు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 2017 నవంబర్ 6 తేదిన ఎస్సీ వర్గీకరణ పై తెలంగాణ ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన నిరసన ధర్నాలో పోలీసుల చార్జీలో గాయపడి స్పృహ తప్పి మృతి చెందిన దర్శనాల భారతి మాదిగ. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందంటే అది



ఎంతోమంది మాదిగ అమరవీరుల ఉద్యమకారుల మిలిటెంట్ ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీలకు కొనసాగిస్తున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచి అమలు చేయాలని మరియు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగ మాదిగ ఉపకులాలకు సరియైన ప్రాతినిత్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఈ విజయాన్ని త్యాగధనులైన మాదిగ అమరవీరులకు,ఉద్యమకారులకు,అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ,ఎమ్మార్పియస్ పట్టణ అధ్యక్షులు పుల్లూరు రవి మాదిగ,ఎమ్మార్పియస్,ఎంఎస్పీ,ఎంఎస్ఎఫ్ మండల నాయకులు, గ్యార భిక్షపతి మాదిగ,తక్కెల్లా బాలరాజ్ మాదిగ,కునూరి దుర్గ ప్రసాద్ మాదిగ,సుంచు బాలయ్య మాదిగ,వెల్దండి ఎల్లయ్య మాదిగ,కందుల దిలీప్ కుమార్ మాదిగ,బొల్లం రమేష్ మాదిగ,గూడెపు ఉదయ్ మాదిగ,కల్లెపు కేశవులు మాదిగ, పంగ దశరథ మాదిగ,పర్రె ప్రభాకర్ మాదిగ,గుండ్లగూడెం సంపత్ మాదిగ,పల్లెర్ల అంజయ్య మాదిగ,పుల్లూరి వినోద్ మాదిగ, గంధమల్ల కమలాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వైభవంతో ఘనాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు

- భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం
- గ్రామస్థులు, భక్తులతో కళకళలాడిన ఘనాపూర్ కళ్యాణ మహోత్సవం
- పాల్గొన్న తెలంగాణ మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్
- పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 01:** పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఘనాపూర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి, బ్రహ్మారాంబ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ యాదవ్ లు పాల్గొన్నారు. వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలాగే ఘనాపూర్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాశీ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి,



మాజీ వార్డు సభ్యుడు కృష్ణకాంత్, రాఘవేంద్ర గౌడ్, దేవరాజ్ గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఘనాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తూ... ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా మరింత వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.



## అప్పారెడ్డిపల్లి కొత్త చెరువుపై కబ్జా దందా అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల గర్జన!

క్రైమ్ మిర్రర్( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలోని కొత్త చెరువు కబ్జాకు గురవుతోందని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ బ్లాక్ వాయిస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ గోవింద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి మాడ్గుల తహసీల్దార్ వినయ్ సాగర్‌కు ఫిర్యాదు చేశారు. చెరువు పరిధిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని వారు ఆరోపించారు. గత వారం రోజులుగా గ్రామస్తులు సంబంధిత అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చెరువును కబ్జాదారుల నుండి రక్షించాలని, అక్రమ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు గ్రామాలకు జీవనాధారమని, భవిష్యత్‌లో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 281మంది పై కేసులు.....

సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ & డ్రైవ్....

సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 281 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 224 ద్విచక్ర వాహనదారులు,08 ఆటోలు,42 కార్లు, 07 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 246మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,19 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,16 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (23.02.202628.02.2026) లో మొత్తం 218 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో13 మందికి జరిమానా, జైలు శిక్ష,05 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,200 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.



## విజయవంతంగా ముగిసిన మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఫైనల్ రేసులు

నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 01: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఫైనల్ రేసింగ్ బగ్గీల పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి.

**ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ సి.ఎస్. మహేందర్**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సి.ఎస్. మహేందర్ హాజరై, పోటీల్లో పాల్గొన్న అన్ని టీమ్స్‌కు అభినందనలు తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు. అనంతరం పచ్చ జెండా ఊపి ఫైనల్ రేసులను ప్రారంభించారు.

**శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధుల ప్రసంగం**

ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీ ఆదిత్య విస్సం, జాయింట్ సెక్రటరీ సాయి సుమంత్ పాల్గొని మాట్లాడారు. దక్షిణ భారతదేశంలో ఈ తరహా పోటీలు నిర్వహించడం ఇదే ప్రథమమని, 2024, 2025, 2026 వరుసగా మూడు సంవత్సరాలు నిర్వహించిన ఘనత బీవీఆర్ఐటీకి దక్కిందని తెలిపారు.

**ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే ప్రధాన ఉపన్యాసం**

ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ, తమ కళాశాలలో జాతీయ స్థాయి బాజా పోటీలు నిర్వహించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. కోర్ ఇంజినీరింగ్ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయాలనే లక్ష్యంతో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె.వి. విష్ణురాజు దూరదృష్టితో ఈ భారీ స్థాయి పోటీలను నిర్వహించారని పేర్కొన్నారు.

**విశిష్ట అతిథుల హాజరు**

ఈ కార్యక్రమంలో మహేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా, డాక్టర్ జి. నాగరాజన్, ప్రెసిడెంట్, సే ఇండియా, షుహే కోయెన్, దీ2దీ సేల్స్ అండ్ మార్కెటింగ్ సలహాదారు హెచ్‌ఐపిపి, శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ (రిటైల్), భారత్ పెట్రోలియం లు పాల్గొని విద్యార్థి టీమ్స్‌ను అభినందించారు.

**దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల నుంచి 1500 మంది విద్యార్థులు**

బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల నుంచి



సుమారు 1500 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. మొత్తం 51 బగ్గీలు నమోదు కాగా, ఫైనల్ రేసులకు 32 బగ్గీలు అర్హత సాధించాయి.

**విజేతల వివరాలు**

మొదటి బహుమతి: డాక్టర్ విశ్వనాథ్ కరద్ వీఎం వరల్డ్ పీస్ యూనివర్శిటీ, పూణె ₹1,50,000 రెండవ బహుమతి: ఖాజా సాంకేతిక విశ్వవిద్యాలయం, కర్ణాటక ₹1,00,000 మూడవ బహుమతి: డి.వై. పాటిల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొల్హాపూర్ ₹75,000 వాహన స్థిరత్వ అవార్డు: శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్, భీమవరం ₹20,000 వాహన తయారీ ఎక్సలెన్స్ అవార్డు: శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ ₹40,000 వెహికల్ జూజు అవార్డు: శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ ₹30,000 ద్రోణాచార్య అవార్డు: బీవీఆర్ఐటీకి చెందిన డాక్టర్ ముత్తు లాగు

**యాజమాన్యానికి నిర్వాహకుల కృతజ్ఞతలు**

ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన బీవీఆర్ఐటీ యాజమాన్యం, నిర్వాహక కమిటీ, అధ్యాపకులు, సిబ్బందికి, చైర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ బాలరాజ్ సుబ్రమణియన్, సలహాదారు, బాజా సే ఇండియా డాక్టర్ కె.సి. వోరా కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## జడ్పీహెచ్ఎస్ లో సీసీ కెమెరాల ఏర్పాటు

తోర్నునూరి శ్రీకాంత్ గౌడ్, కళ్లెం దయాకర్ రెడ్డి

చౌటుప్పల్,మార్చి 01, క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలను యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్నునూరి శ్రీకాంత్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి ఏర్పాటు చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించడమే కాకుండా, విద్యార్థులు, సిబ్బంది భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పోరాట అమరులకు ఘన నివాళులు

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ

**చౌటుప్పల్,మార్చి01, క్రైమ్ మిర్రర్:**చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బి,సి,డి లుగా వర్గీకరించాలని, ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా అనాటి ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవపై దాడి చేసిన ఘటనలో ప్రమాదావ శత్తు 90% కాలి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ, మరియు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జీలో గాయపడి మృతి చెందినభారతి మాదిగ,గారి పోరాటాలు మాదిగ జాతి ఎప్పుడు మర్చిపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేడి యాదయ్య,మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర




నాయకులు ఊదరి వెంకటేష్ మహజన్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బోయ మల్లేష్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సుక్క అర్జున్ మాదిగ,సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ తల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజ్ పేరియర్, విహెచ్ పిఎస్ జిల్లా నాయకులు గడ్డం ప్రభాకర్, బద్రి గాలయ్య, బోయ సృజన్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి...
- స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి....
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేడబోయిన మమత

**చౌటుప్పల్.మార్చి01, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన పాలక ప్రభుత్వాలే ప్రవేటు విద్యారంగంపై మొగ్గు చూపడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఎస్వీఆర్ కన్వెన్షన్ లో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశాలను ఘనంగా నిర్వహించారు.విశ్విత సాయి సమావేశం ప్రారంభత సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కడిగిన అరుణ పతాకాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేడబోయిన మమత వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సమావేశం ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ... చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని 11 సంవత్సరాలు గాడుస్తున్న హామీగానే మిగిలిపోయిందని, ప్రభుత్వాలు మారుతున్న గాని ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కనపడటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన పాలక ప్రభుత్వాలే ప్రవేటు విద్య వైపు మగ్గుచూపే పరిస్థితి నెలకొందన్నారు. ఇష్టానుసారంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండ పోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతుందన్నారు. దీనితో విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో విద్యార్థులు, అధ్యాపకులపై జరిగిన అమానుష దాడిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అండతోనే క్యాంపస్లలో ఏబీవీపీ గూండాలు స్వైరవిహారం చేస్తున్నారని మండిపడ్డారు. ముసుగులు ధరించి విద్యార్థినుల హాస్టళ్లలోకి చొరబడి, ఇనుప రాడ్లతో దాడి చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను హింసతో అణచివేయలేరని, విద్యార్థి లోకం ఈ దాడులను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

**మేడబోయిన మమత మాట్లాడుతూ...**

విద్యార్థులు తమ విద్యార్థి సంఘాన్ని ఎన్నికల తమ ప్రతినిధులను ఎన్నుకున్నారని వి.సి.ని వైఖరిని ప్రశ్నించినందుకు వారిని క్యాంపస్ నుండి బహిష్కరణ చేయడం దుర్మార్గపు చర్యని తక్షణమే వారిపై బహిష్కరణ ఎత్తివేయాలిని లేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్ తిగుల్ల శ్రీనివాస్ ధరావత్ జగన్, సహాయ కార్యదర్శి పుట్టల ఉదయ్, ఇందు రాణి,గాయత్రి,జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్,శ్రవణ్ రెడ్డి,నరేందర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటెపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు , యుటిఎఫ్ జిల్లా నాయకులు యాదయ్య ,సైదులు, అరుణ, బంగారు నరసింహ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు నంద, లక్ష్మీపతి ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, పల్లె శివ, గుండు నరసింహ, నరేష్ ,వెంకటేష్, వరుణ్,మల్లేష్ లు పాల్గొన్నారు.






# డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గుర్రంగూడలోని బృందావనం కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాలనీ అసోసియేషన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాలనీ వాసులు తమ కాలనీలో ఉన్న పలు సమస్యలను రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాలనీలో ఉన్న నాలా సమస్య, పార్క్కు కాంపౌండ్ వాల్ నిర్మాణం, పార్క్లో తాగునీటి సౌకర్యం కోసం బోర్ వేయించాలనే విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను విన్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే, ఆ సమస్యలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మరియు మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పనులు చేయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, నెల రోజుల్లో పార్క్లో బోర్ వేయిస్తానని కూడా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ గడ్డం లింగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విష్ణు చారి, జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రావు మరియు కాలనీ కమిటీ సభ్యులు కలిసి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

# హిందూశక్తి ధర్మశక్తిగా నిలబడుతుంది

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** హిందూ ఐక్యవేదిక బాలాపూర్ సమావేశం కోలన్ శంకర్ రెడ్డి అధ్యక్షతన వారి నివాసంలో జరిగింది. ఏసీపీ స్వర్గీయ సత్తయ్య వర్ధంతి అలాగే చిల్కూరు బాలాజీ ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు, పుల్లారెడ్డి స్వీట్స్ అధినేత రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్ లు మాట్లాడుతూ హింధూ నాయకులు కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు, హిందువులు మన జాతిని మన ఐక్యత కోసం తెగించి కొట్లాడారని అన్నారు. వారికి ఏ ఇబ్బంది ఎదురైనా గణేష్ ఉత్సవ సమితి అండగా ఉంటుందని, హిందువులు దేశం కోసం ధర్మం కోసం పోరాటం చేయాలన్నారు హిందూశక్తి ధర్మశక్తి గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ రఘునందన్ చారి, కరోడ్ మహల్ జీ, వంగెటి లక్ష్మా రెడ్డి, నావర్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు, చిగిరింత పెద్ద నర్సింహ రెడ్డి, మల్లరెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి, కల్లెం లక్ష్మ రెడ్డి, గిరుకటి కృష్ణగౌడ్, జోరల ప్రభాకర్, బోర రవి ఎంఆర్పీఎస్, మున్నా, కూర్మ కొండల్, రొటీన్ రెడ్డి, శ్యామ వినోద్, అంతఃపురం శ్రీనివాస్ రెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ రాజ్, కామాల కుమార్, కొంతం సంపత్ రెడ్డి, అరవింద్ గౌడ్, ఎస్సిఆర్పిసి నాయకులు సూర్యప్రకాష్, రవికుమార్, శేఖర్ రెడ్డి, సామ్రెడ్డి మహిపాల్ రెడ్డి, సంజయ్ గణతే ఇతరులు పాల్గొన్నారు.



# బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలి

▭ ప్రొఫెసర్ కోదండరాం




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలి 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఖమ్మం నగరంలోని స్థానిక టీటీడీసీ భవన్లో జరిగిన బీసీ సదస్సుకు తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఎక్కువ జనాభా కలిగి వెనుకబడిన బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందటానికి బీసీ రిజర్వేషన్ అనేది దోహదపడుతుందని భారత రాజ్యాంగం ప్రతిపాదించిన ప్రజాస్వామ్యం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం కానీ మెజారిటీగా ఉన్న వర్గాలు సామాజిక ఆర్థిక రంగాలలో పేర్కొని పోయిన అసమానతల కారణంగా ఇప్పటికీ చట్టసభల్లో పాలనలో న్యాయ సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోయారని ఈ అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను రాజ్యాంగం పాలకులకు ఇచ్చిందని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశ అనంతరం భూదాన్ భూమిని పరిశీలించారు. భూదాన్ భూమిలో ఇల్లు కూల్చివేసిన బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది స్వేచ్ఛ హక్కు అని ఆ హక్కును హరించే అధికారం ఎవరికి లేదని ప్రభుత్వ అధికారులు భూదాన్ బాధితులకు సమాచారం లేకుండా అకస్మాత్తుగా ఖాళీ చేయించడం అనేది సరైనది కాదని భూదాన్ బాధితుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చిస్తానని భూదాన్ బాధితులకు హామీ ఇచ్చారు.భూధాన్ సమస్యపై కలిసి వచ్చే శక్తులను బాధితులను కలుపుకొని జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ భూధాన్ సమస్యపై విధి విధానాలను సేకరించిన తర్వాత అందరూ కలిసి ముఖ్యమంత్రి కి కలిసి మెమొరండం ఇద్దామని ఆ కమిటీ బాధ్యతలను జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి ముందుండి ఈ సమస్యపై పోరాడి భూదాన్ బాధితులకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు తెలంగాణ జన సమితి పార్టీ సీనియర్ నాయకులు నూనె భాస్కరరావు ఫీట్ల స్వర్ణకుమార్ షేక్ మహబూబ్ పాషా సామాజిక ఉద్యమం నేత స్వర్ణ భాస్కర్ చిర్రా రవి కళాకారులు గాయకులు షేక్ ఫక్రుద్దీన్ పమ్మి రవి అడ్వకేట్ నజీమా లోడంగి సత్యనారాయణ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ దేవల్ల నాగేశ్వరరావు బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా సంతోష్ ఉల్లంగి పద్మ లక్ష్మణాచారి జానీ బేగం పోలూరి రాము బీసీ సంఘాల నాయకులు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

▭ అమరవీరుల త్యాగఫలమే వర్గీకరణ.

▭ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత చింతాబాబు మాదిగ.



**కోదాడ మార్చి 01 క్రైమ్ మిర్రర్:** కోదాడ పట్టణంలోని గాంధీనగర్ హరిజనవాడలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ స్తూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధ్యమైందన్నారు. సాధించుకున్న వర్గీకరణను అమరవీరులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకుని మాదిగ బిడ్డలు చదువు, ఉద్యోగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో మాదిగలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే ఎవరైతే దాడులు పాల్పడుతున్నారో వాళ్లని శిక్షించాలన్నారు.ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి స్వామి, హరిజనవాడ పెద్దలు కుడుములు కోటేష్, మోతే మండల అధ్యక్షులు ఉప్పల వినోద్, యలమర్తి ఉపేందర్, బచ్చల కూరి విజయ్, కుడుముల గోపి, సోమపంగు విక్కీచింత వినయ్, కుడుముల నవీన్, కందుల జగదీష్, మిట్టగనపుల గోపి, కుడుముల వినయ్, జమ్ముల మసిన్దరావు, చింతా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని అండర్ పాస్ నిర్మాణంలో జాప్యం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రం మరియు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే గేటు అండర్ పాస్ నిర్మాణంలో జాప్యం ప్రజలకు శాపంగా మరిందనీ, ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడం వలన ఆలేరు పాత ఊరు కొలనుపాక గ్రామస్తులు కిలోమీటర్ల మేర చుట్టూ తిరగాల్సి వస్తుందనియు, ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలు,కళాశాలలకు సమయానుకూలంగా చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మరియు అధికారులు ప్రజల సౌకర్యార్థం స్పదించించి పనులను వేగవంతం చేయాలని ఆలేరు మున్సిపాలిటీ ప్రజలు పత్రికల వారితో మాట్లాడుతూ ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు.





# హిందువుల ఐక్యత కొరకే హిందూ సమ్మేళనాలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు ద్వారా హిందువులలో ఐక్యతను పెంచేందుకు హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మొదటి హిందూ సమ్మేళనం మహేశ్వరం నియోజకవర్గ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోగల నాదర్గుల్ డివిజన్ అల్మాస్గూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన సంస్కృతిక సమితి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంత భారతి స్వామీ జీ, ముఖ్య వక్తగా శ్రీ లింగం శ్రీధర్, మహిళా వక్తగా మౌనిక సుంకర, హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారతమాతకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, వివిధ క్షేత్రాల నాయకులు, వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదాడ బాప్టిస్ట్ చర్చి లో 10 వ రోజుకు చేరిన ఉపవాస ప్రార్థనలు




**కోదాడ మార్చి 01 ( క్రైమ్ మిర్రర్):** గుడ్ ఫ్రైడే 40 రోజులు ఉపవాస ప్రార్థనలు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో నేటికీ 10 రోజులు ఈ ఉపవాసం ప్రార్థన కూడికలు ఘనంగా జరుగుతున్నాయి. పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ ఇట్టి ఉపవాస ప్రార్థనలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని ప్రపంచ శాంతి కోసం, భారతదేశ క్షేమం కొరకు, పట్టణంలోని నాయకులు, అధికారులు, గవర్నమెంట్ ఆఫీసర్స్, కొరకు అలాగే ప్రతి కుటుంబంలో నిత్య శాంతి సమాధానల కొరకు, రైతుల క్షేమం కొరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, రాజకీయ నాయకుల కొరకు, ఇంటర్మీడియట్ విద్యార్థి విద్యార్థుల కొరకు వారి యొక్క భవిష్యత్తు బాగుండాలని కోదాడ బాప్టిస్ట్ సంఘం ప్రార్ధన పరులందరూ భారంగా ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటేపాక జానకి యేసయ్య, సంఘ పెద్దలు సభ్యులు అధికంగా పాల్గొని ప్రార్థించారు